
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 227 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.14.03.2026 పేజీలు : 8, వెలరూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## చట్టాలు చేసేది వారే..అడ్డుకునేది వారే

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:నదుల పరిరక్షణ కోసమంటూ పార్లమెంటులో చట్టాలు చేసిన వారే రాష్ట్రంలో అవి అమలు కాకుండా అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీ అభివృద్ధి పనుల్ని బాధ్యతాయుతంగా చేపడుతున్నామనీ, దీనికోసం రెండేండ్లుగా నిపుణులు, అధికారులతో ప్రతి అంశాన్నీ కూలంకషంగా పరిశీలించామన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి కొంత మంది తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, మరికొంత మంది సరైన సమాచారం లేకపోవడంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

"గాంధీని చంపిన వారు కూడా నీతులు చెబుతున్నారు మెజారిటీ ఆలోచనలతోనే ముందుకెళ్దాం చారిత్రక ప్రాజెక్టుకు అందరూ సహకరించండి" అని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా నదీ పరీవాహకంలోని నగరాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అదే విధంగా హైదరాబాద్ నగరాన్ని కూడా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇప్పటికే పునరుజ్జీవ ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే ప్రజల వివరాలు సేకరించామని తెలిపారు. అలాంటి వారు దాదాపు 10 వేల మంది ఉన్నారనీ, వారికి అత్యధిక పరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకుని నగరాన్ని సురక్షిత నగరంగా మార్చాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దీనిపై విమర్శలు చేయడం మానుకోవాలనీ, సూచనలు, సలహాలిస్తే స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

శాసనసభలో దీనిపై చర్చిస్తామని ఆయన ప్రకటించారు. రాజకీయ విబేధాలు ఉన్నంత మాత్రాన పాలసీలన్నింటినీ ఏకపక్షంగా వ్యతిరేకించడం సరికాదని సీఎం హితవు ప్రతిపక్షాలకు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ముఖ్యమంత్రులుగా పని చేశారనీ, వారిలో కొందరే గుర్తున్నారని తెలిపారు. నిజాం లేకపోయినా ఆయన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన చేసిన పనులే కారణమన్నారు. మూసీ నీళ్లు కాలుష్యం స్థాయి దాటి విషంగా మారి నల్లగొండ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు మూసీ నదిని జీవనదిలా మార్చేందుకు 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించే పనులు చేపడుతున్నామని చెప్పారు.

ఈ నీటి వాటాలో 2.5 టీఎంసీల నీరు నిరంతరం మూసీ నదిలో ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. మిగిలిన 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీరుస్తామని స్పష్టంచేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టంచేశారు. పాతబస్తీలో మెట్రోరైల్ నిర్మాణం కోసం రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. "నిజాంలు హైదరాబాద్‌ను, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మించారు. వందేండ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి.

ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. హైడ్రా తెచ్చినప్పుడు ఆందోళన చెందిన ప్రజలే ఇప్పుడు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.




పేదలను రెచ్చగొడుతున్న వారు ఆ ప్రాంతంలో నివసిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. గతంలో నిజాం చేసిన దాంట్లో 10 శాతం కూడా చేయొద్దా? అని ప్రశ్నించారు. మానవ తప్పిదాల కారణంగా మూసీ మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలకు అన్యాయం జరగనివ్వబోమని హామీనిచ్చారు. నిరాశ్రయులను కానివ్వబోమని చెప్పారు.

సంపాదన నా కోసం కాదు...

'ఏం సంపాదించినా ఇక్కడే వదిలేసి పోవాలి. మంచి ఇక్కడే. చెడు ఇక్కడే. పైకి తీసుకుపోగలిగే మార్గాలేవి లేవు. నేను మంచికి ప్రతినిధిగా ఉండాలనుకుంటున్నాను. దేవుడు ఇచ్చిన అవకాశాన్ని వృథా చేసుకోను. నేను ప్రాక్టీసింగ్ హిందువును. హిందూ మతాన్ని విశ్వసిస్తాను అంటే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాను. ఇతర మతాలను గౌరవిస్తాను. ప్రకృతి కంటే మనం గొప్పవారం కాదు. అందరికి ఇండ్లు ఇస్తాం. పేదవారు నాకు శత్రువులు కాదు. నాకు ఫాం హౌజ్ లేదు. ప్రభుత్వ బడిలో చదువుకున్న వాణ్ని.. పేదలతోనే ఉంటున్నవాణ్ని. పభుత్వం రియల్ ఎస్టేట్‌తోపాటు అన్ని రకాల టూరిజాలను ప్రోత్సహిస్తుంది. అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకే.

అయితే ప్రభుత్వం చేస్తున్న మంచి కంటే మాటల్లో విషం, చూపుల్లో పగతో వ్యతిరేక ప్రచారమే సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా ఉంటున్నది. దాన్ని మీరంతా తిప్పికొట్టాలి...' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడుకుందామా? కాలానికి వదిలేద్దామా? అనేది తేల్చుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు మూసీ పునర్జీవ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నర్సింహారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి జహంగీర్‌తో పాటు సీపీఐ నేతలు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో శనివారం నుంచి ప్రారంభం కాబోతున్న పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతీ విద్యార్థి మంచి ప్రతిభను కనబర్చి, విజయం సాధిస్తారని శుక్రవారం ఒక ప్రకటనలో ఆశించారు. జీవితంలో మొదటి పబ్లిక్ పరీక్ష రాస్తున్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## తెలంగాణ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మల్టీప్లెక్సులకు మించి అనుభూతినిస్తుంది

ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ, 'రెండేళ్లు కష్టపడి 'అల్లు సినిమాస్'ను నిర్మించాం.

## మహిళల నెలసరి సెలవుల పిటిషన్‌కు నో

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: మహిళలకు తప్పనిసరి నెలసరి సెలవుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ చట్టం మహిళల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, మహిళలను ఎవరూ నియమించుకోరని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పనిచేసే మహిళల్లో ఈ చట్టం తాము పురుషుల కంటే తక్కువ అనే మానసిక భయం లేదా అభిప్రాయాన్ని కలిగిస్తుందని తెలిపారు.

మహిళలకు తప్పనిసరి రుతుక్రమ సెలవులు మంజూరు చేసేందుకు అవసరమైన నిబంధనలను రూపొందించాల్సిందిగా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది. అవగాహన కల్పించడం, పరిశుభ్రత గురించి తెలియజేయడం వేరు కానీ.. సెలవులను తప్పనిసరి చేస్తూ చట్టం చేస్తే మహిళలను ఎవరూ నియమించుకోరని



పిటిషనర్‌ను సుప్రీం హెచ్చరించింది. మహిళలను తక్కువ చేసి మాట్లాడతారని, రుతుక్రమాన్ని చెడుగా పేర్కొంటారని తెలిపింది.

2013లో విజయన్ ప్రభుత్వం కేరళలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లోని మహిళా విద్యార్థులకు నెలసరి సెలవులు మంజూరు చేసిందని సీనియర్ న్యాయవాది ఎం.ఆర్.షంషాద్ హైలెట్ చేశారు. ఈ నిర్ణయం లింగ-సమసమాజాన్ని సాకారం చేసుకోవాలనే నిబద్ధతలో భాగమని విజయన్ తెలిపారన్నారు. ప్రయివేట్ కంపెనీలు కూడా ఇటువంటి సడలింపులు ఇచ్చాయని ఎం.ఆర్.షంషాద్ పేర్కొన్నారు. అయితే ఇవి స్వచ్ఛంద చర్యలు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. మీరు చట్టంలో తప్పనిసరి అని పేర్కొన్న వెంటనే మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని తెలిపారు. ఎవరూ వారిని న్యాయవ్యవస్థ లేదా ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకోరని, వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు.

## గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని రిజర్వ్‌ఫారెస్ట్‌గా ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎన్నో ఏండ్లుగా న్యాయ వివాదాల్లో చిక్కుకున్న అమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించింది. మొత్తం 424 ఎకరాల 31 గుంటల విస్తీర్ణం గల ఈ అటవీ భూభాగాన్ని తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తిస్తూ పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మార్చి 9న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ప్రాంతానికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియ పూర్తై, అటవీ భూములకు అధికారికంగా రిజర్వ్ ఫారెస్ట్ హోదా లభించిందని అటవీ దళాల ముఖ్య సంరక్షిణాధికారి డాక్టర్ సీ.సువర్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ



నిర్ణయంతో ఆ అటవీ భూములకు మరింత బలమైన చట్టపరమైన రక్షణ లభించనుందని ఆమె చెప్పారు.

ఈ విస్తీర్ణంలో భాగమైన సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలోని సర్వే నంబర్ 201/1లోని 102 ఎకరాలు చాలా కాలంగా న్యాయ వివాదంలో ఉంది. "సాహెబ్‌నగర్ కలాన్ కేసు"గా ప్రసిద్ధి చెందిన ఈ వ్యవహారం దీర్ఘకాలం పాటు వివిధ న్యాయస్థానాల్లో విచారణకు వచ్చింది. అటవీ అధికారుల కృషి, ప్రభుత్వ మద్దతుతో చివరకు అటవీ శాఖ వాదనను సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పునిచ్చింది.

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణం



అమరావతి :అమృత్ తెలంగాణ: అమృత్ తెలంగాణ:హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం ప్రమాణం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. తొలుత జస్టిస్ లీసా గిల్ బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి చదివి వినిపించారు. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి ఆమెను రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం.. కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ బదిలీకి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. సీనియార్టీ ప్రకారం ఆమె రాష్ట్ర హైకోర్టులో రెండోస్థానంలో ఉన్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ప్రధాన న్యాయమూర్తి పదవికి ఖాళీ అవ్వగానే ఆమె రాష్ట్ర హైకోర్టు సిజెగా బాధ్యతలు చేపడతారు. రాష్ట్ర హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి కానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె కుటుంబ సభ్యులు, న్యాయాధికారులు, న్యాయవాదులు హాజరయ్యారు.

## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసన

న్యూఢిల్లీ బ్యూరో దేశ ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను కోల్పోయినందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షం పార్లమెంటు ఉభయ సభలలో అభిశంసన నోటీసు ఇచ్చింది. శుక్రవారం తీర్మానం నోటీసును పార్లమెంటు ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్రవేశపెట్టారు. తీర్మానం నోటీసుపై 193 మంది ఎంపీలు సంతకాలు చేశారు. వీరిలో 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఈ తీర్మానానికి సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఇచ్చిన నోటీసు లోక్‌సభ సెక్రెటేరియట్‌కు అందిందని, నోటీసు పరిశీలన ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఇండియా' బ్లాక్‌కి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సైతం తీర్మానం నోటీసుపై సంతకాలు చేసింది. పలువురు ఇండిపెండెంట్ ఎంపీలు కూడా ఇందులో ఉన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ ను తొలగించడానికి నోటీసు ఇవ్వడం భారత పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి.

10 పేజీల నోటీసు

10 పేజీల నోటీసులో జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షం అనేక ఆరోపణలు లేవనెత్తింది. ఆయన తన అధికారాలను పక్షపాతంగా, వివక్షతతో దుర్వినియోగం చేయడం, సర్ ప్రక్రియతో అనేక రాష్ట్రాల్లో అప్రజాస్వామిక రీతిలో విస్తృతంగా ఓట్లను రిగ్గింగ్ చేయడం, బీజేపీకి రాజకీయ లాభాలు సంపాదించడం

# లోకల్ వెల్మల్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





లోకల్ వెల్మల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



జాప్రాపూర్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ రూరల్ మండలంలోని కౌట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా సోన్ మార్చ్ 13 అమృత్ తెలంగాణ సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామంలో రూ. 10 లక్షలతో వా.ఎ.+. (ఎూ) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో రెండు వాఎ+(ఎూ) వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ. 12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణానికి, రూ. 5.40 లక్షలతో ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్, రూ. 12 లక్షలతో భీమన్న గుడి నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ప్రజలు, రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆదేశించి వాటిని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్, సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి , మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రశాంత్, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, మాజీ సర్పంచ్ గంగన్న, జక్క మల్లేష్, చిన్నయ్య, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





పదవ తరగతి విద్యార్థుల తో జూమ్ కాల్ మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మార్చ్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో రేపటి నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు రాయనున్న పలువురు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతో, శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, వారిలో మనోధైర్యం నింపారు. పరీక్షల గురించి ఎటువంటి భయం చెందనవసరంలేదన్నారు. ఆత్మస్థైర్యంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు.

# నిర్మల్ హోటళ్లలో తనిఖీలు...డొమెస్టిక్ సిలిండర్ లు స్వాధీనం.







పలు హోటల్లో నుండి డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న పౌరసరపరాల అధికారులు

నిర్మల్ జిల్లా మార్చ్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణం లోని పలు హోటళ్లలో, రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు జిల్లా పౌరసరఫరాల అధికారులు తెలిపారు. శుక్రవారం 16 హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, గృహావసరాల కొరకు కేటాయించిన 29 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో చట్టానికి విరుద్ధంగా గృహ అవసరాల కొరకు కేటాయించిన సిలిండర్లను వ్యాపార అవసరాల కొరకు ఉపయోగించరాదని అధికారులు తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాల కొరకు ఉపయోగిస్తే, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంత్ గారితో కలిసి పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సిరికొండ మండలంలోని సోన్పల్లి గ్రామానికి చెందిన తులసిదాస్ మరియు లక్ష్మణ్ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్వారినివాసాలకువెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ దుర్ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఆయన వెంట సిరికొండ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బొడ్డుదత్తాత్రి,స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ కిషన్, సుంకుడి సర్పంచ్ గణపతి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌహాన్ శేషారావు, నాయకులు మాధవ్ పటేల్,ఈశ్వర్, సదానందం,కిషన్ పటేల్, కంచం లక్ష్మణ్, సందీప్ తదితరులు ఉన్నారు



# దాబా హోటల్ల పై ఎక్సైజ్ అధికారుల దాడులు

## దాబా హోటళ్లలో అక్రమంగా మద్యాన్ని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం ఎక్సైజ్ సీఐ సింధు,,....




బైంసా పట్టణంలోని దాబా హోటల్ ను తనిఖీ చేసి బయటకు వస్తున్న ఎక్సైజ్ సీఐ సింధు,

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 13 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని పలు దాబా హోటళ్లపై ఎక్సైజ్ సీఐ సింధు, ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు దాబాల్లో పట్టుబడ్డ మధ్యాన్ని సీజ్ చేయడం జరిగింది అనుమతులు లేకుండా అక్రమంగా మధ్యాన్ని విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు

# మార్చి 15 నుండి ప్రారంభం కానున్న డాక్టర్ అంబేద్కర్ జ్ఞాన దీక్షలు...

## డా: అంబేద్కర్ జ్ఞాన దీక్షను స్వీకరించండి జ్ఞానాన్ని సమపార్జించుకొండి..
## డా: అంబేద్కర్ జ్ఞాన దీక్ష స్వీకరణ మనందరి బాధ్యత కూడ...
## నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ.

నిర్మల్ మార్చి 13 ( అమృత్ తెలంగాణ) సృష్టి రహస్యాన్ని ఛేదించేది జ్ఞానం. మూఢత్వాన్ని ఎదిరించేది జ్ఞానం. అన్యాయం,అక్రమాలు, అసమానతలపై తిరుగుబాటు చేసేది జ్ఞానం .బహుజనులలో జ్ఞాన జ్యోతులు వెలిగించి వారిని చైతన్యవంతులుగా మార్చింది జ్ఞానం. జ్యోతిబాపూలే నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు ఈ జ్ఞాన ఆయుధాన్ని చేతపట్టుకునే తరతరాలుగా బహుజనులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అక్రమాలు,సామాజిక అసమానతల పై తిరుగుబాటు చేసి సమాజంలోని బహుజనులను చైతన్య పరిచారు. ఈ జ్ఞాన ఆయుధం తోనే విద్య ఉద్యోగ రాజకీయ అధికారాలను సాధించి పెట్టారు. వారి పోరాట పటిమ, వారి త్యాగం, వారి జీవిత చరిత్ర,వారి ఆలోచన విధాలను తెలుసుకోవడం,ప్రచారం చేయడం తద్వార నేటి బహుజన సమాజ యువతను చైతన్యవంతులుగా మారడం లక్ష్యంగా ప్రారంభించబడినది 'డాక్టర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష '.ఈ దీక్ష కాలవ్యవధి ఒక నెల. మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు అనగా మార్చి 15 మాన్యవార్ కాన్షిరాం జయంతితో ప్రారంభమై ఏప్రిల్ 14న డాక్టర్ అంబేద్కర్ జయంతితో ముగుస్తుంది.

జ్ఞాన దీక్ష స్వీకరించే విధానం.

అంబేద్కర్ డా:అంబేద్కర్ జ్ఞాన దీక్ష స్వీకరణ చాల సరళమైన విధానం.ఈ దీక్ష ఒంటరిగా స్వీకరించవచ్చు లేదా సామూహికంగా స్వీకరించవచ్చు .మార్చి 15 ఉదయం కానీ లేదా సాయంత్రం పవిత్ర స్నానం చేసి తమ తమ గ్రామాలలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గాని లేదా బుద్ధ విహారాలలో గానిలేదా మన ఇండ్లలో మహనీయులకు ధూప దీపాలతో పుష్ప పూజా కార్యక్రమం నిర్వహించాలి. తదనంతరం తాను దీక్ష స్వీకరిస్తున్నట్లు మనసులో తలుచుకొని నీళ్ళ కండువాను లేదా పంచశీల కండవను మెడలో వేసుకోవాలి. లేదా అంబేద్కర్ బాటలో నడిచే ఆదర్శవంతులు ఎవరైనా అందుబాటులో ఉంటే వారి ద్వారా నీలి లేదా పంచరంగుల కండువను మెడలో వేసుకోవాలి. విహారాలలో స్వీకరిస్తే బంతే గారితో లేదా బుద్ధుని పంచశీలాలు పాటించే ఎవరి ద్వారానైనా భీమ్ దీక్ష స్వీకరించవచ్చు .వీలైతే నెల మొత్తం తెల్లని వస్త్రధారణ చేయడం మంచిది.

మనం చేయవలసిన పనులు.

స్త్రీ పురుషులు ఎవరైనా ఈ దీక్షను



స్వీకరించవచ్చు. ఈ దీక్ష లో ఇటువంటి మూడ నమ్మకాలు లేవు. జ్ఞాన సమపార్జన చేయడం,మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రచారం ఈ దీక్ష ముఖ్య ఉద్దేశం.దీక్షాకాలంలో ఉదయం 5 గంటలకు నిద్రలేచి స్నానాలు ముగించుకొని మన బహుజన ఆదర్శులైన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ,మాత రమా,సావిత్రి బాయి పూలే మొదలగు వారి చిత్రపటాలకు పూలు సమర్పించాలి. ఆ తర్వాత వారి జీవిత చరిత్రను గాని వారి రచనలు గాని ఒక గంట చదవాలి. పుస్తకాలు లేని వారు మొబైల్ ఫోన్లలో వారి గురించి తెలుసుకోవాలి.తర్వాత దినమంతా వారి వారి పనులలో నిమగ్నం అవ్వాలి. సాయంత్రం 6 గంటలకు మళ్ళీ మహనీయులకు చిత్రపటాలకు పూజించి మహనీయుల జీవిత చరిత్రలు రచనలు, దేశ చరిత్ర, రాజ్యాంగం చదవాలి. వీలైతే గ్రామాల్లోని కూడలులలో, విహారాలలో అంబేద్కర్, విగ్రహాల దగ్గర సమాజంలోని యువకులను ,సమాజాన్ని ప్రోగు చేసి మహనీయుల చరిత్రలు వారికి వినిపించాలి. రెండు ఈ నెల కాలంలో భీమ్ దీక్ష పరులు మద్యము మాంసహారాలకు దూరంగా ఉండాలి .సాధారణ భోజనాన్ని ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం అనంతరం స్వీకరించాలి. రోజుకు రెండు సార్లు భోజనం చేయాలి.వీలైతే తెల్లని వస్త్రధారణ ,మెడలో వీలైతే నెల మొత్తం ధరించాలి. భీమ్ దీక్ష స్వీకర్తలు బృందాలుగా గ్రామ సందర్శనలు చేసి బహుజన నాయకుల చరిత్రలను మన వారికి బోధించాలి . ఎవరైనా భీమ్ దీక్ష పరులకు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదానం చేయవచ్చు.

భీమ్ దీక్షను ఎందుకు స్వీకరించాలి .

పశువులకంటే హీనమైన రోజులు గడిపిన కాలంలో మన కోసం ఏ దేవుడు ఏం చేయలేదు. నేడు మనం ఉన్నత జీవితాలను గడుపుతున్నామంటే ఆ బహుజన మహనీయుల త్యాగాలే కారణం. కాబట్టి ఆ మహనీయుల త్యాగాలు తెలుసుకొని వారి త్యాగాలు స్మరించుకోవడానికి ,వారి చూపించిన మార్గాన్ని తెలుసుకొని ఆ మార్గంలో నడిచి చైతన్యవంతమైన జాతిగా మారడానికి, అంబేద్కర్ జ్ఞాన దీక్షలు సహకరిస్తాయి. కావున బహుజనులు, అంబేద్కర్ వారసులు బుద్ధ ఉపాసిక ఉపాసకులు ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే జ్ఞాన దీక్షలకు సిద్ధం కండి. స్వీకరించండి .భీమ్ దీక్షను స్వీకరించి మహనీయుల ఆశయ సాధనలో మీ వంతు పాలుపంచుకోండి .వారి అడుగుజాడలలో నడవండి.గత ఐదు సంవత్సరాల నుండి నిర్మల్ బుద్ధ విహార్ కమిటి నాయకత్వాన నడుస్తున్న ఈ కార్యక్రమం అనేక మందిని చైతన్యం చేసింది అని అన్నారు. కావున బౌద్ధ ఉపాసిక ఉపాసకులు, బౌద్ధ దమ్మ బాంధవులు, దళిత బహుజన బాంధవులు అత్యధిక సంఖ్యలో భీమ్ దీక్ష జ్ఞాన దీక్షను స్వీకరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్మల్ బుద్ధ విహార కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోల్ల వెంకటస్వామి, మునేశ్వర్ మధుకర్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంత మురళీధర్ లు కోరారు.

నోట్ : ఈనెల 15న నిర్మల్ బుద్ధ విహార్ లో జరిగే సామూహిక జ్ఞాన దీక్ష కార్యక్రమంలో పాల్గొనే వారు క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు. లేదా దీక్ష గురించి తెలుకోవాలనుకునే వారు క్రింది మొబైల్ నెంబర్స్ కు కాల్ చేయగలరు.

కుంటొల్ల వెంకటస్వామి. అధ్యక్షులు ( 9948106696.) మధుకర్ మునేశ్వర్ ప్రధాన కార్యదర్శి ( 9963043490.) కొంతం మురళీ ధర్మ భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు ( 9963271008.)

# స్వంతింటి కళ నెరవేరేదెపుడో..

సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా సాగుతున్నా, స్వర్ణ గ్రామానికి చెందిన దేవుళ్ల హంస రాములు ఆరు నెలముందు ఇందిరమ్మ ఇళ్లు పనులు ప్రారంభించారు. బేస్మెంట్, రెండు వైపుల గోడలు కట్టరు ఇల్లు స్థలం మీదుగా వెళ్తున్న కరెంట్ తీగలు (విద్యుత్ తీగలు) నిర్మాణ పనులకు ఆటంకంగా మారాయి. ఇంటి స్థలం పైన విద్యుత్ తీగలు ఉండటంతో,

భద్రతా కారణాల దృష్ట్యా నిర్మాణం ఆగిపోయింది. దీని వల్ల మేస్త్రీలు, కూలీలు పనులు చేయడానికి వెనుకాడుతున్నారు. మండల విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఇప్పటికీ తీగలు తొలగించలేదని వాపోయారు. ప్రజా ప్రతినిధులు మండల అధికారులు స్పందించి విద్యుత్ తీగలు తొలగించి స్వంతింటి కళ వేరవేర్చాలని కోరారు.

# రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

## పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం......



వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఎస్పీ



వీడియో కాన్ఫరెన్స్ లో హాజరైన సంబంధిత జిల్లా అధికారులు

నిర్మల్ జిల్లా మార్చ్ 13 అమృత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడిన ఆమె జిల్లాలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేశారు.

జిల్లా ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, సరఫరా వ్యవస్థను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల గృహ అవసరాల కోసం అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందకూడదని ఆమె కోరారు.

అలాగే జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

## పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మార్చ్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో రేపటి నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు. పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులం దరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని అన్నారు. విద్యార్థులంతా సమయానికి పరీక్ష కేంద్రాల్లోనికి చేరుకోవాలనికలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నిర్మల్ వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్

## మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ కు పూల మొక్కను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ



అడిషనల్ డీజీపీకి పూల మొక్కను అందజేస్తున్న డీఎఫ్ఓ సుశాంత్ సుకుదేవ్ బొబడే

నిర్మల్ జిల్లా మార్చ్ 13 అమృత్ తెలంగాణ శుక్రవారం జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను, పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను బహుకరించారు. అడిషనల్ డీజీపీ ను కలిసిన వారిలో కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.







సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పథకాల అమలుపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రక్రియ వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ రికార్డుల క్రమబద్ధీకరణ పకడ్బందీగా నిర్వహించాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు. ఎంపిడిఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలం రాఘవపేటలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 13, మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఫ్రై డే,డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దోమల వ్యాప్తిని నివారించడానికి ఇంటి పరిసరాల్లోని నిలవ ఉంచిన నీటిని,పాత వస్తువులను తొలగించి దోమలను నశింపచేసి తద్వారా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా నుండి కాపడడమే ఈ ఫ్రై డే - డ్రై డే ముఖ్య ఉద్దేశ్యం. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్, సర్పంచ్ తోట శ్రీనివాస్, కార్యదర్శి మోహన్,ఉప సర్పంచ్ పాల్గొన్నారు

# జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏమాత్రం లేదు:జిల్లా కలెక్టర్ రాజర్షిషా





వంట గ్యాస్ గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీనీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిలిండర్ల స్టాక్ వివరాలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించి నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, జిల్లాలో మాత్రం ఎలాంటి కొరత లేదని వెల్లడించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వెంటనే వినియోగదారులకు సిలెండర్ లను అందజేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. బ్లాక్ మార్కెట్ చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ సదుపాయం ద్వారా అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ ఏజెన్సీ ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి కొరత లేకుండా పౌరసరఫరా, రెవెన్యూ పోలీస్ శాఖలతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది ఉన్నా 1800-425-1939 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఎస్ఓ నందిని, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎన్ఫోర్స్ మెంట్ డి.టి మహేష్, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రమ యోగిమాన్ ధన్ (PM-SYM) పెన్షన్ పథకాన్ని కార్మికులు వినియోగించుకోవాలి.





మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 13, ప్రధానమంత్రి యోగి మాన్ ధన్ యోజన(PM -SYM) పథకాన్ని 18-40 సంవత్సరాల వయస్సు గల అన్ని రంగాల కార్మికులు వినియోగించుకోవాలని మెట్ పల్లి లేబర్ ఆఫీసర్ కృష్ణసాగర్ తెలిపారు .మల్లాపూర్మండల కేంద్రంలో మీసేవ సెంటర్ వద్దఒక అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన మాట్లాడుతూ రైతులు చిరు వ్యాపారులు డ్రైవర్లు లాంటివారికోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని

# జెసిబి ని ప్రారంభిస్తున్న మున్సిపల్‌లి చైర్ పర్సన్ బండారి అనుష



పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష దృశ్యం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ మున్సిపాలిటీ నూతనంగా కొనుగోలు చేసిన జీజదీ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ఎమ్మెల్యే పాయల శంకర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు. తదితరులు పాల్గొన్నారు

# జన్నారం మండలంలో కుక్కల స్వైర విహారం

జన్నారం : జన్నారం మండలంలోని ఫోన్ కాల్ కిష్టాపూర్ దేవుని గూడా రాంపూర్ తదితర గ్రామాల్లో కుక్కల స్వైర విహారం ఎక్కువగా ఉండడంతో చిన్నారులు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు వృద్ధులు రోడ్డుపై రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో రాంపూర్ గ్రామంలో ఒక వృద్ధురాలు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంటే ఆమెపై దాడి చేసి తీవ్ర గాయాలు చేశాయి.

# బెదిరింపులకు పాల్పడిన నలుగురిపై కేసు నమోదు, అరెస్ట్

**సొసైటీ ద్వారా డబ్బులను తీసుకొని, తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడిన నలుగురు నిందితులు.**

**తుడుం దెబ్బ పేరుతో బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేసిన నిందితులు.**

**ఆదివాసి నాయకులం అంటూ, డబ్బులు ఇవ్వకపోతే ధర్నా చేస్తామని బెదిరింపులకు పాల్పడిన నలుగురు**

**బాధితుడు ఆర్కే కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కొండూరి రాకేందర్.**

**2 టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

నిందితులు A-1) సలాం వరుణ్ (27) ఏ సలాం ఆరుణ్ కుమార్ s/o దాము, ఆదివాసి స్టూడెంట్ యూనియన్ జిల్లా సెక్రటర్, నివాసం: రామ్నగర్, ఆదిలాబాద్ పట్టణం. (ఇదివరకే జైలు లో ఉన్నాడు)

A-2) వెట్టి మనోజ్, తండ్రి పేరు: జంగు, వయస్సు: 46 సంవత్సరాలు, ఇంటి నం: 2-478, దుర్గానగర్, ఆదిలాబాద్. ( అరెస్ట్)

A-3) తుమ్రం ప్రభాత్ రావు, తండ్రి పేరు: షామ్మార్ షా, వయస్సు: 34 సంవత్సరాలు,

దొదండ గ్రామం, ఇంద్రవెల్లి మండలం. (అరెస్ట్)

A-4) దుర్వ సుభాష్, రెంజర్ గ్రామం, బజార్హత్నూర్ మండలం. (అరెస్ట్)

ఆదిలాబాద్ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెదిరింపులకు పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఆర్కే కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కొండూరి రాకేందర్ మరియు సొసైటీ మేనేజర్గా వ్యవహరిస్తున్న రాగం రమేష్ లను 2024 సంవత్సరంలో కొంతమంది వ్యక్తులు బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆర్కే కోపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు వ్యవసాయ అవసరాల కోసం రూ.25,000 నుండి రూ.1,00,000 వరకు లోన్లు ఇచ్చి, వాటిని రెండు వాయిదాలలో తిరిగి చెల్లించే విధానం అమలులో ఉండేది. అయితే ఆర్థిక ఇబ్బందులు మరియు నష్టాల కారణంగా 2024 సంవత్సరం ఏప్రిల్ నెలలో సొసైటీని మూసివేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో గతంలో సొసైటీ ద్వారా లోన్లు తీసుకున్న ప్రభాతరావు, దుర్వాసుభాష్ వ్యక్తులు తిరిగి డబ్బులు చెల్లించకుండా, వెట్టి మనోజ్ మరియు సలాం వరుణ్ అనే వ్యక్తులు ఆదివాసి నాయకులమని చెప్పుకుంటూ "తుడుం దెబ్బ" పేరుతో బెదిరింపులకు పాల్పడి, డబ్బులు ఇవ్వకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అలాగే బాధితుల వద్ద నుంచి రెండు మూడు విడతలుగా ఒక్కోసారి రూ.20,000 చొప్పున డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అందులో నిందితులని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కేసు నందు ప్రభాతరావు, దుర్వాసుభాష్ సొసైటీ ద్వారా తలా సుమారు లక్ష రూపాయల వరకు లోన్లు తీసుకుని తిరిగి చెల్లించకుండా, 2024 సంవత్సరం నుండి బాధితులను వివిధ రకాలుగా వేధిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ప్రజలు ఎవరైనా వ్యక్తులచే బెదిరింపులు, అక్రమ వసూళ్లు లేదా ఇలాంటి చర్యలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

**పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144)అమలు**

**పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాలలో 200 మీటర్ల దూరం వరకు ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించడం జరిగిందన్నారు. పరీక్షకు సంభందించి ఎలాంటి అసత్య ప్రచారాలు చేసిన నమ్మరాదని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు కేంద్రం నుండి ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు




# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com